# అల్లరి

ALLARI



పొడుపుకథలు

- ముడిస్తే మొగ్గ.
విప్పితే పువ్వు. ఏమిటది?
**- గొడుగు**
- శుభ్రంగా ఉన్నప్పుడు
నల్లగా..
మురికి పడితే తెల్లగా..
ఏమిటది?
**- నల్లబల్ల**



## మంచిమాట

మనం ఆనందంగా
ఉండటానికి అత్యంత
సులువైన మార్గం..
ఇతరుల్ని ఆనందంగా
జీవించేలా
చేయడమే!



# అస్‌లీ దిమాక్

**మణిపురి కథ**

✍... వల్లెగోర్ మోహన్

**గుట్టల మీద** ఒక ఊళ్లె.. ఒక తెలివై నోడు ఉండెటోడు. ఆడు అసోంటిసోంటోడు గాదు. బాగా దిమాక్ ఉన్నోడు. బమ్మిని తిమ్మిని జేశెటోడు. ఒకపారి ఆయినె గుట్టల మీదుండె ఒక జీవాన్ని కొనాలని అనుకున్నడు. అనుకున్నది అనుకున్నట్టె.. పక్కూరి సంతకు వోయి మంచి మిథున్‌ను (గుట్టల మీదుండె ఒక రకం పశువు) గొనుక్కొని ఖుషీఖుషీగ పాటలు వాడుకుంట ఊరికి మర్లిండు. ఆళ్ల ఊరికి వోవాలంటె జంగల్లకెల్లి వోవాలె. అంతట్లకే బాగ ఆల్శమైంది. నడుసుకుంట వోంగ.. తొవ్వల ఆయినెకు ఒక పులి ఎదురైంది. అది మాలెస్క దినాలకెల్లి తిండి దినలేదు. మస్తు ఆకలిమీదుంది. ఈల్ల తొవ్వకు అడ్డమచ్చిన పులి.. ''ఇగో! నీతానున్న మిథున్‌ను నాకియ్యి! లేదంటె మనిద్దరం కుస్తి వడుదాం. ఎవ్వలు గెలుత్తె ఆల్లదే జీవం!'' అంట అన్నది. ఈడు తెలివైనోడాయె.. ''సరే గని, మనిద్దరం కొట్లాడుతుంటె ఈ జీవం ఎటన్న పారివోతది. ఎట్ల!?'' అంట అన్నడు. ''దానికేముంది. ఆ శెట్టుకు గట్టెయ్యి'' అంట జెప్పింది పులి. ''ఆ శెట్టు.. దీని బలం ముందు ఆగది. తెంపుకొని పోతది. ఒక పనిజేద్దాం. దీన్ని నీ నడుముకు గట్టుకో. అటెన్క మనం కుస్తీ వడుదం'' అంట అన్నడు. తెలివి తక్వ పులి 'గట్లనే!' అంట నడుముకు మిథున్‌ను గట్టుకున్నది. నడుముకెల్లి దారందీశి కట్టుడాల్శం లేదు.. పెయ్యి మీదున్న ఎర్రసెల్లను గట్టిగ దులుపుడు దుల్పిండు మనోడు. ఎర్రసెల్లను జూడంగనె భయంతోని మిథున్ లగాయించి ఉర్కవట్టింది. దాని బలం ముంగట పులి ఆగలేదు. అటుర్క.. ఇటుర్క.. శెట్లకు – రాళ్లకు రాసుకొని పులి పిడాత జీవం ఇడిశింది. పులి పానాలు ఇడువంగనే.. ఇకమతు వారినందుకు ఖుషీ అయి మిథున్‌ను తోలుకోని తెలివై నోడు సంబురంగ ఇంటి బాటవట్టిండు.



## తమాషా ప్రశ్నలు

- బాబు కాని బాబు?
**- రుబాబు**
- రసం కాని రసం?
**- నీరసం**

రంగులేయండి





**చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.**

పద్యం - భావం

**ముష్టి వేపచెట్లు మొదలుగా బ్రజలకు**
**పరగ మూలికలకు పనికివచ్చు.**
**నిర్దయుండు ఖలుడు నీచుడెందులకగు?**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** విషవృక్షమైన ముష్టి, మహా చేదుగా ఉండే వేప కూడా.. ఔషధంగా ఉపయోగపడతాయి. దుర్మార్గుడు మాత్రం సమాజానికి ఏ విధంగానూ ఉపయోగపడడు. అంతేకాదు.. తోటివారికి హాని తలపెడతాడు.

## మీకు తెలుసా?



రెండో ప్రపంచ యుద్ధంలో మొత్తం 76,875 విమానాలు ధ్వంసం అయ్యాయి. 'ఇందులో వింత ఏముంది?' అంటారా! ప్రస్తుతం ప్రపంచంలో ఉన్న మొత్తం విమానాల సంఖ్య.. 40 వేలలోపే! ప్రయాణికుల విమానాలతోపాటు సరుకులు రవాణా చేసే కార్గో విమానాలు, యుద్ధాల్లో పాల్గొనే మిలటరీ విమానాలు కూడా కలిపితేనే.. ఈ 40 వేలు!